ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

శుక్రవారం, నవంబరు 30, 2012

పద్ధెనిమిదవ సమావేశము, సంపుటము I, నంబరు. 1

నందననామ సం. కార్తీక బ. 2

**FRIDAY, THE 30TH NOVEMBER, 2012**

**EIGHTEENTH SESSION, VOLUME I, NO.1**

**9TH AGRAHAYAN, 1933 S.E.**

*****

శాసన పరిషత్తు సచివాలయము,

పబ్లిక్ గార్డెన్స్,

హైదరాబాద్ – 500 004.

# LEGISLATURE SECRETARIAT,
# PUBLIC GARDENS,
# HYDERABAD - 500 004.

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | ః | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ ఛైర్మన్** | ః | శ్రీ నేతి విద్యాసాగర్ |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | ః | శ్రీ మహమ్మద్ జానీ |
| | | శ్రీ ఎస్. జగదీశ్వర్ రెడ్డి |
| | | శ్రీ బి. చెంగల్‌రాయుడు |
| | | శ్రీ బి. వెంకటేశ్వర్లు |
| **కార్యదర్శి** | ః | డా. ఎస్. రాజ సదారామ్ |
| **ఉప కార్యదర్శులు** | ః | శ్రీమతి వి. గిరిజాసుందరి |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| | | శ్రీ జి. వెంకటక్రిష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| **సహాయ కార్యదర్శులు** | ః | శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| | | శ్రీ వి. నరసింహాచార్యులు |
| | | శ్రీమతి టి. సుశీల |
| | | శ్రీ జె. రామలింగేశ్వర్ రావు |
| | | శ్రీ ఎల్. తిరుమల రావు |
| | | శ్రీ హెచ్.ఎ. షఫీ |
| | | శ్రీ ఎమ్. విజయరాజు |
| | | శ్రీ వి. రమేష్ కుమార్ |
| | | శ్రీ పి.వి. సుబ్బారెడ్డి |
| | | శ్రీ టి.బి. జయచందర్ |
| | | శ్రీ ఎస్. దుర్గాప్రసాద్ |
| | | శ్రీ సూరజ్ బహదూర్ |
| | | శ్రీ కె. రాజ్‌కుమార్ |
| | | శ్రీ సి.హెచ్. ఉపేందర్ రెడ్డి |
| | | శ్రీ ఎస్. రామనరసింహం |

| | | |
|---|---|---|
| | | శ్రీ టి. సత్యవేదకుమారి |
| | | శ్రీ ఎ. చంద్రభాగ |
| **మార్షల్** | ః | శ్రీ సి.హెచ్.వి. శెట్టి |
| **చీఫ్ రిపోర్టర్** | ః | శ్రీమతి పి. శివదీక్ష |

* * * * *

**ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు**

**శుక్ర వారం, నవంబరు 30, 2012**

**అధికార నివేదిక**

**విషయ సూచిక**

1. సభా కార్యక్రమం ః

   1. వాయిదా తీర్మానం తిరస్కరణ
   2. సాధారణ చర్చ
   3. సభాసమక్షంలో ఉంచిన పత్రాలు.

* * * * *

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## 2012, నవంబరు 30వ తేది, శుక్రవారం

## పద్దెనిమిదవ సమావేశపు మొదటి రోజు

**(సభ ఉదయం 10.00 గంటలకు 'వందేమాతరం' గీతాలాపనతో ప్రారంభమైనది. గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)**

\- - -

1. వాయిదా తీర్మానం తిరస్కరణ

MR. CHAIRMAN: The only adjournment motion notice given by Sri Syed Altaf Hyder Razvi Garu and others regarding the need to discuss about Tabling of the Report of Cabinet Sub-Committee to examine the matters relating to the implementation of the Scheduled Caste Sub Plan (SCSP) and the Tribal Sub Plan (TSP) in Andhra Pradesh, has been disallowed.

SRI SYED AMINUL HASAN JAFRI (Local Authorities):The Adjournment Motion notice has been given for tabling the Report of the Cabinet Sub-Committee in the House.

SRI SYED ALTAF HYDER RAZVI (Assembly) : We believe some recommendations of the Cabinet Sub Committee have been ignored. Our Party demands that the Cabinet Sub Committee Report must be tabled in the House.

MR. CHAIRMAN: (Addressing Sri Syed Altaf Hyder Razvi) You were there yesterday in the BAC meeting.

SRI SYED ALTAF HYDER RAZVI: We raised there also for tabling the Report. That is why we have given the Adjournment Motion in the House. We demand that it should be tabled in the House.

MR. CHAIRMAN: Any how, the House is meeting again on 10th. The Sub-Plan and everything as passed by the Assembly would come before the House. Then we can have discussion on that.

SRI SYED ALTAF HYDER RAZVI: The discussion is most welcome Sir. But, I request you to kindly give a Ruling so that it is tabled in the coming days.

MR. CHAIRMAN: Minister for Finance.

2. సాధారణ చర్చ

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి (ఆత్మకూరు) : అధ్యక్షా, ఈ రోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో స్వర్ణాక్షరాలతో లిఖించతగిన దినం. అనేక సందర్భాలలో, అనేక దశాబ్దాలుగా ఈ రాష్ట్రంలో కానీ, దేశంలో కానీ, ఉన్నటువంటి అణగారిన నిమ్నజాతుల యొక్క ప్రయోజనాలకు భారతదేశ ప్రభుత్వం, అలాగే ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనేక సందర్భాలలో కొన్ని నిర్ణయాలను, విధానాలను, కొన్ని చట్టాలను తయారు చేసి, వాటి ద్వారా ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి కోట్లాదిమంది బడుగు వర్గాల

ప్రజలకు న్యాయం చేయడానికి ప్రయత్నాలు చేశారు. అధ్యక్షా, ఈ సందర్భంలో ఒక విషయం గౌరవసభ్యులు ప్రస్తావన చేశారు కాబట్టి తమ ఆమోదంతో కొన్ని విషయాలు ప్రస్తావన చేయవలసిన అవసరం ఉంది.

MR. CHAIRMAN: Shall I allow the adjournment motion?

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : తమరు అడ్జర్న్‌మెంట్ మోషన్‌ను తిరస్కరిస్తున్నాను అని అన్న తరువాత, క్యాబినెట్ సబ్ కమిటీ రిపోర్టును టేబుల్ చేయాలని వారు ప్రస్తావన చేశారు. ఈ సందర్భంలో క్యాబినెట్ సబ్ కమిటీ, రిపోర్టు అనే రికమెండేషన్లు ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వవలసిన అవసరం ఏం వచ్చింది? అసలు దేనికి ఈ రికమెండేషన్లను ఇవ్వడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం ఒక ఆలోచన చేసింది అనే విషయం తమ ముందు చెప్పవలసిన అవసరం ఉంది.

***ఉ.10.10***

తమరు ఆదేశిస్తే కొద్ది నిమిషాలు ఆ పూర్వాపరాలను సభకు తెలియజెపుతాను.

డా.కె.నాగేశ్వర్ : రిపోర్టు టేబుల్ మీద చేసిన తరువాత మాట్లాడమనండి. రిపోర్టు లేకుండా మాట్లాడితే ఎలా?

శ్రీ దాడి వీరభద్రరావు (స్థానిక సంస్థలు ) : అధ్యక్షా! శాసన సభలో ఎస్.సి, ఎస్.టి సబ్‌ప్లాన్ డ్రాఫ్ట్ పెట్టడం జరిగింది. కానీ శాసన మండలిలో పెట్టలేదు. టేబుల్ మీదకు రాలేదు. అందుకనే మీరు (ఛైర్మన్) పదవ తారీఖున చర్చకు పెట్టడం జరిగింది. ఈ పరిస్థితిలో సింపుల్ పాయింట్‌మీద అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇస్తే మంత్రిగారు అంత వివరణ ఇవ్వవలసిన అవసరం లేదని నేను భావిస్తున్నాను. పదవ తారీఖు ఒక మూడు గంటలైనా ఈ విషయమై మాట్లాడుకోవచ్చు. క్యాబినెట్ సబ్ కమిటీ ఒకటి కానిస్టిట్యూట్ అయింది. ఆ సబ్‌కమిటీ ఒక రిపోర్టును సబ్మిట్ చేసింది. ఆ రిపోర్టు కాపీని టేబుల్‌మీద పెట్టాలని గౌరవ సభ్యులు అడిగారు. దానికి సమాధానం చెప్పమనండి. అవి కాన్ఫిడెన్షియల్ విషయాలు కావు. సమాచార హక్కు చట్టం క్రింద, ఏ ఒక్క సామాన్యుడు అడిగినా ఇచ్చే పరిస్థితిలో ఉన్నారు. అలాంటప్పుడు సభలో పెట్టడానికి అభ్యంతరం ఏముంది? దయచేసి సభలో పెట్టండి. సభలో పెడతామని ప్రభుత్వాన్ని చెప్పమనండి.

శ్రీ పొంగులేటి సుధాకర్‌రెడ్డి (అసెంబ్లీ) : అధ్యక్షా! ఎస్.సి., ఎస్.టి సబ్‌ప్లాన్ స్వతంత్ర భారతదేశంలో మొట్టమొదటిగా జరిగే మంచి కార్యక్రమం. టెక్నికల్‌గా శాసనసభలో చర్చించి, బిల్లు

ప్రపోజల్ వచ్చిన తరువాత మండలిలో మాట్లాడాలి. LOP గారు 10, 11 తారీఖులలో మూడు గంటలు మాట్లాడవచ్చు అన్నారు. అది అందరికీ సంబంధించిన విషయం. ఆ విషయం గురించి మాట్లాడడంలో తప్పు లేదు. బిల్లు వచ్చిన తరువాత చర్చించుదాము. ఈ రోజు శాసన సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కిరణ్ కుమార్ రెడ్డిగారి సారథ్యంలో స్వతంత్ర భారతదేశంలో మొట్టమొదటి సారిగా భారత దేశానికి ఒక దశ దిశ చూపించి, శ్రీమతి సోనియా గాంధీ గారి డైరెక్షన్లతో ఎస్.సి., ఎస్.టి సబ్‌ప్లాన్ కార్యక్రమం చేస్తున్న నేపథ్యంలో, ఫైనాన్సు మినిస్టరుగారు సభకు ఆ విషయాన్ని తెలియపరుస్తున్నారు. వారు మాట్లాడిన దానిలో తప్పులేదు. ఇది పెద్దల సభ. ఇది మంచి కార్యక్రమం. శాసన సభలో జరిగిన దానిని శాసన మండలిలో ఆహ్వానించడంలో తప్పులేదు. ఈ రోజు ప్రక్కదారి పడుతున్న నిధులకు ఇది చట్టబద్ధత కల్పించే అంశం. చాలా ముఖ్యమైన కార్యక్రమం. ఒక మంచి మాటను స్వీకరించే పద్ధతిలో లేకపోతే ఎలా? అడ్జర్న్‌మెంట్ మోషన్‌లో మాట్లాడండి తప్పులేదు. ఈ రోజు ఎస్.సి., ఎస్.టిలకు చాలా మేలు జరుగుతుంది. ప్రజలకు మేలు చేసేది మా ప్రభుత్వమే. వినసొంపుగా లేకపోతే చెవులు మూసుకోండి కానీ.....

("తొమ్మిది సంవత్సరాలు పరిపాలించిన సిగ్గులేని ప్రభుత్వం" అంటూ సభ్యులు సర్వశ్రీ బి.వెంకటేశ్వర్లు, డా.కె.నాగేశ్వర్, చేరుపల్లి సీతారాములు తదితరులచే అంతరాయం)

శ్రీ డి.రాజేశ్వర రావు : మాటలు మంచిగా మాట్లాడండి. సిగ్గు, గిగ్గు అంటే వూరుకోము.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : కూర్చోండి. I called the Finance Minister, please take your seats.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : ఒక మంచి కార్యక్రమాన్ని ఆహ్వానించడానికి...

మిస్టర్ ఛైర్మన్ : సుధాకర్‌రెడ్డి, కూర్చోండి. మినిస్టరు గారు మాట్లాడతారు. వీరభద్రరావు గారు ఒక విషయం లేవనెత్తారు, మినిస్టరు గారు మాట్లాడతారు.

డా.కె.నాగేశ్వర్ : అధ్యక్షా ,.

మిస్టర్ ఛైర్మన్ : నాగేశ్వర్‌గారూ, కూర్చోండి. LOP is on legs.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా ! శాసనసభలో బిల్లు పెడితే, ఈ సభలో చర్చించాలని చెపుతున్నారు. చర్చకు అనుమతించారా? లేదా. తమరు మంత్రిగారిని కూడా అడ్జర్న్‌మెంట్ మోషన్‌ని అలౌ చేస్తున్నామా, లేదా అని అడిగారు. అక్కడ బిల్లు పెడితే అక్కడ చర్చించాలి కానీ, ఆ బిల్లు మీద

ఇక్కడ మనం చర్చించడం ఏంటి? చర్చించడానికి బిఏసి మీట్ అయింది. ప్రభుత్వమే బిల్లు పెట్టడానికి ముందుకు రాలేదు. అక్కడ అప్రూవ్ అయిన తరువాత ఇక్కడ పెడతామని టెక్నికల్ పాయింట్‌లా చెప్పడం జరిగింది. అందరం కూడా ఆమోదించాము. దానికి మమ్మలను మోటివేట్ చేస్తే ఎలా. మీరు బిల్లు ఆహ్వానించడంలేదు, మేము చాలా గొప్పగా చేశాము అని చెపుతున్నారు, గొప్పగా చేశారో లేదో రేపు చర్చలో చెపుతాము. ఇప్పుడు మాట్లాడాల్సిన పనిలేదే. ఇప్పుడు అడ్జర్న్‌మెంట్ మోషన్ క్రింద మంత్రిగారిని సమాధానం ఇవ్వమనండి. సబ్‌కమిటీ రిపోర్టును సభలో పెడతారా, లేదా అని అడిగాము. దానికి అవునో, కాదో సమాధానం చెపితే అయిపోతుంది.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : అధక్షా! గౌరవ సభ్యులు ఒక అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చి, సబ్ కమిటీ రికమెండేషన్ల యొక్క రిపోర్టును సభలో పెట్టండి అన్నారు. ఎస్.సి, ఎస్.టి సబ్‌ప్లాన్ బిల్లు ప్రవేశ పెట్టబడలేదు. ఇది శాసన సభలో ప్రవేశ పెట్టారు. తరువాత అక్కడ చర్చ రేపటి నుంచి ప్రారంభమవౌతుంది. శాసనసభలో కూడా ప్రతిపక్ష సభ్యులు అడ్జర్న్‌మెంట్ మోషన్ గురించి అడిగారు. అడిగితే గౌరవ ముఖ్యమంత్రిగారు చాలా కాటగారికల్‌గా చెప్పడం జరిగింది. క్యాబినెట్ సబ్‌కమిటీ రికమెండేషను ప్రతి రాష్ట్ర ప్రభుత్వానికి రావడం జరిగింది. దానికి సంబంధించిన నిర్ణయం క్యాబినెట్‌లో చర్చించి, ఒక బిల్లు రూపంగా, ఒక చారిత్రాత్మకమైన బిల్లును ఈ రాష్ట్ర శాసనసభలో ప్రవేశ పెడుతున్నాము. దీనికి అవసరమైన సవివరమైన అన్ని అంశాల మీద సబ్‌కమిటీ ఛైర్మన్‌గా డెప్యూటీ ముఖ్యమంత్రిగారు ఉన్నారు. వారు మీకు దాని పూర్తి స్థాయి అంశాలన్నీ కూడా వివరిస్తారని, ముఖ్యమంత్రిగారు చెప్పడం, బిల్లును ప్రతిపాదించడానికి అనుమతించడం జరిగింది. అవునా కాదా, పెడతారా, పెట్టరా తేల్చి చెప్పండని గౌరవ ప్రతిపక్ష నాయకులు అడుగుతున్నారు. అవునా, కాదా అనే రెండు మాటలను వారైతే చెప్పగలరేమో గానీ, ప్రభుత్వ పరంగా అవును కాదు అని చెప్పే ముందు వాటి యొక్క పూర్వాపరాలను తమద్వారా ఈ సభకు వివరించాల్సిన అవసరం ఉంది. తమరు అనుమతించాలని నేను కోరుతున్నాను.

MR CHAIRMAN : I am not allowing you, please sit down. Sir, one thing I am very sure. I have not allowed the Adjournment Motion. No discussion on this. Second thing is, we are going to take-up discussion on the Bill on 10th. All the papers will come before the House. That is the discretion of the Government to take-up. House will discuss on this. But, I mention one thing that everybody in the State and this House appreciates the measure taken by the Government on giving special treatment to the SC/ST classes to bring them on par with other classes giving equity also. This House appreciates the measure taken by the Government. Matter is closed.

I am now taking-up short discussion on Relief and Rehabilitation measures taken on account of recent Neelam Cyclone, please initiate discussion.

SRI SYED ALTAF HYDER RAZVI: Sir, whether the report will be tabled or not? Let the Hon'ble Minister clarify.

MR. CHAIRMAN: I am not allowing any discussion on that.

SRI SYED ALTAF HYDER RAZVI: Ongoing Session is there. They can table it later if they want to, by 10th/11th it can be tabled. Let us have some transparency.

10.20AM

శ్రీ ఆనం రామ నారాయణ రెడ్డి : అధ్యక్షా, సాంకేతికంగా చూస్తే.. ఈ ఎస్సీ, ఎస్టీ సబ్-ప్లాన్‌కు సంబంధించిన బిల్లును ముందుగా శాసన సభలో ప్రతిపాదించి, అక్కడ ఓటింగ్ అయిన తరువాత, బిల్లును మనం శాసన పరిషత్తుకు తీసుకొని వచ్చే సాంప్రదాయం ఉంది. ఆ సాంప్రదాయం ప్రకారం..

(అంతరాయం)

(ప్రతిపక్ష సభ్యులను ఉద్దేశించి) మీరు ఏది చెపితే దాని గురించి మాట్లాడాలంటే వీలుకాదు. మీరు ఏది చెపితే అదే మాట్లాడమనమని అంటే మీరే మాట్లాడండి. మేమెందుకు మాట్లాడాలి. మీరు మాట్లాడినప్పుడు చెప్పారు. నేను మాట్లాడడానికి ఛైర్మన్ గారి అనుమతి తీసుకొన్నాను. ప్రభుత్వ పరంగా సమాధానం చెప్పే అవకాశం మాకుంది. మీరు చెప్పేది ఏమైనా ఉంటే చెప్పండి . నేనెందుకు చెప్పాలి.

శ్రీ పి.జె. చంద్రశేఖరరావు : అధ్యక్షా, దీని గురించి ఈరోజు అన్ని పత్రికలలో వచ్చింది. ఎస్సీ, ఎస్టీ సబ్-ప్లాన్‌ను మంత్రివర్గం ఆమోదించిన తరువాత సభలోకి రాకముందే బయటకు పోతే ఎలా? సబ్-ప్లాన్ రిపోర్టును టేబులు మీద పెట్టమని సభ్యులు అడుగుతుంటే దానికి ఈ ప్రభుత్వం మీనమేషాలు లెక్కపెట్టడం మంచిది కాదు.

MR. CHAIRMAN: When the Bill is not before the House, how can you discuss on it. Now, let's go for discussion on Cyclone.

--interruption--

DR. K. NAGESHWAR: Sir, it is a public document.

శ్రీ ఆనం రామ నారాయణ రెడ్డి : అధ్యక్షా, పత్రికలలో వచ్చిందని అంటే.. పత్రికలలో వచ్చిందేమన్నా మనకు మహద్గ్రంధమా? వచ్చిందేమో? ప్రభుత్వ పరంగా మేము పత్రికలకు ఏమీ ఇవ్వలేదు. పత్రికలలో వస్తున్న వాటన్నింటికి ప్రభుత్వం బాధ్యత కాదు. సాంకేతికంగా శాసన పరిషత్తు చరిత్రలో ఈరోజు ఈయొక్క బిల్లును ఇక్కడ పెట్టుకోలేని పరిస్థితి ఉంది. దీని గురించి నిన్న కూడా శాసన పరిషత్తు వ్యవహారాల సలహా కమిటీ సమావేశంలో తమ ముందు చర్చకు వస్తే అప్పుడు కూడా చెప్పాం. శాసనసభలో బిల్లు ప్రతిపాదించి అక్కడ ఆమోదం పొందిన తరువాత దానిని ఇక్కడ మనం చర్చకు తీసుకోవాలి కాబట్టి, 10 వ తేదీన మొదలయ్యే సమావేశాలలో పెట్టే విధంగా, దీనిపై రెండు రోజులు

చర్చకు కూడా తమరు అనుమతించారు. అందుకు గౌరవ ప్రతిపక్ష నాయకులు, ఇతర ప్రతిపక్ష నాయకులు కూడా ఆమోదం తెలపడం జరిగింది. ఈ సందర్భంలో రెండు నిమిషాలు సమయం ఇస్తే, దాని గురించి కొద్దిగా తెలియజేస్తాను.

అధ్యక్షా, రాష్ట్రంలో ఈ రోజు చాలా ప్రధానమైన రోజు.

శ్రీ మల్లుల లక్ష్మీనారాయణ : అధ్యక్షా, 10 వ తేదీన చెప్పమనండి.

శ్రీ ఆనం రామ నారాయణ రెడ్డి : అధ్యక్షా, 10 వ తేదీన కూడా చెబుతాను.

(అంతరాయం)

రాష్ట్రాన్ని గడచిన అనేక సంవత్సరాలు, దశాబ్దాలు మా పార్టీయే కాక, ఇతర పార్టీలు పరిపాలించాయి. అనేక సందర్భాలలో అనేక ముఖ్యమంత్రులున్నారు. అనేక ప్రభుత్వాలున్నాయి. అయినా కూడా, భారత రాజ్యాంగం వచ్చి 65 సంవత్సరాలు దాటుతున్నా దేశంలోనూ, రాష్ట్రంలోనూ ఉన్నటువంటి నిమ్న జాతుల యొక్క ప్రయోజనాలకు సరైన బాట వేయలేకపోయామని, నిధులు ఖర్చు చేయడంలో వాళ్లకు మేలు కలుగలేదనే మాట అనేక సందర్భాలలో వచ్చింది.

(అంతరాయం)

అధ్యక్షా, మీకు గుర్తు ఉండే ఉండాలి. పోయిన శాసన సభ, శాసన పరిషత్తు సమావేశాలలో బడ్జెట్‌లో కేటాయించిన నిధులు పేద వర్గాలకు అందడం లేదని, వాళ్ల అభివృద్ధికి సరిగా ఖర్చు చేయడం లేదనీ, జనాభా నిష్పత్తి ప్రకారం ఖర్చు జరగడం లేదని అంటూ, ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళికకు చట్టబద్ధత కావాలని అనేక మంది సభ్యులు, ప్రతిపక్ష నాయకులు అడిగినప్పుడు, చట్ట బద్ధత కల్పించడానికి మేము సిద్దంగా ఉన్నాం, భారత దేశంలో ఆంధ్రప్రదేశ్ ఒక రోల్ మోడల్‌గా నిలబడిపోతుందని చెప్పి ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి గారు ఆ సభలో కాని, తరువాత ఈ సభలో కాని తమ ముందు చెప్పిన మాటకు కట్టుబడి ఈ బిల్లును సభ ముందుకు తీసుకువస్తున్నామని సగర్వంగా తెలియజేస్తున్నాను.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేనటువంటి ఎస్సీ, ఎస్టీ సబ్-ప్లాన్‌ను ఈరోజు చట్ట రూపంగా సభ ముందుకు తీసుకువచ్చి ఆమోదింపచేసుకోవడానికి, సభ్యుల ఆమోదానికి చర్చకు పెట్టినటువంటి కీర్తి

సోనియా గాంధీ గారి నాయకత్వంలో పని చేస్తున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి, కిరణ్‌కుమార్ రెడ్డి గారి ప్రభుత్వానికి దక్కుతుందని నేను ఈ సందర్భంగా చెప్పాల్సిన అవసరం ఉంది.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

(ఈ దశలో గౌరవ ప్రతిపక్ష సభ్యులు సర్వశ్రీ దాడి వీరభద్రరావు, బి. వెంకటేశ్వర్లు, బాలసాని లక్ష్మీనారాయణ, పోట్ల నాగేశ్వర రావు, ఎమ్.వి.ఎస్. శర్మ, సయ్యద్ అల్తాఫ్ హైదర్ రజ్వీ, చేరుపల్లి సీతారాములు, జల్లి విల్సన్ తదితరుల నుండి అంతరాయం.)

దీనిని చెప్పడానికి నేను ప్రయత్నం చేస్తుంటే.. విని జీర్ణించుకోలేని పరిస్థితి ఈ రాష్ట్రంలోని ప్రతిపక్షాలకుంటే మేము ఏమని మాట్లాడాలి? ఇది ఒక చారిత్రాత్మకమైన రోజు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలో సువర్ణాక్షరాలతో ఈ ప్రభుత్వం నిలబడగలుగుతుందని నేను మీకు మనవి చేస్తున్నాను.

(ఎస్సీ, ఎస్టీ సబ్-ప్లాన్ బిల్లును వెంటనే సభలో పెట్టాలంటూ ప్రతిపక్ష సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

శ్రీమతి ఇందిరా గాంధీ అధికారంలో ఉన్నప్పుడు ప్రధానమంత్రిగా పార్లమెంట్ ఉభయ సభలలో ఆమె ఆనాడు చేసిన ప్రసంగం గురించి, 20 సూత్రాల ఆర్థిక ప్రణాళికను భారత దేశంలో అమలు చేయడానికి శ్రీమతి ఇందిరాగాంధీ చేసిన ప్రయత్నం గురించి, ఎస్సీ, ఎస్టీ సబ్-ప్లాన్‌ను ఈ రాష్ట్రంలో తీసుకువచ్చినటువంటి ప్రయత్నం గురించి మనం ఒకసారి గుర్తు చేసుకోవాలి.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

గడచిన 40 సంవత్సరాలుగా ఈ రాష్ట్రంలో అనేక ప్రభుత్వాలు, అనేక ముఖ్యమంత్రులు, అనేక పార్టీలు రాజ్యమేలినా రాష్ట్రంలోని హరిజనులకు, గిరిజనులకు న్యాయం జరగలేదు కాబట్టి వారికి న్యాయం చేయడానికి ఈరోజు మరొక ప్రయత్నం చేస్తూ ఉంటే, ఆ ప్రయత్నానికి అందరూ కలిసి వచ్చి ఈ ప్రభుత్వాన్ని అభినందించాలి. మేము చేసిన ఈ ప్రయత్నాన్ని వారు జీర్ణించుకోవాల్సింది పోయి శాపనార్థాలు పెట్టడానికి ప్రయత్నం చేయడం సరైంది కాదని ఈ సందర్భంలో మనవి చేస్తున్నాను. ఎస్సీ, ఎస్టీ సబ్-ప్లాన్‌కు చట్ట బద్ధత కల్పించాలనీ, ప్రభుత్వం కేటాయించిన ప్రతి పైసా ఆ పేద వర్గాలకు అందించాలనే ప్రయత్నాన్ని ఈ రోజు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోంది. ఈ చట్టం తీసుకురావడానికి ముఖ్యమైన ఆలోచన నేషనల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్‌కు అధ్యక్షురాలిగా ఉన్న యూపిఏ చైర్‌పర్సన్ శ్రీమతి సోనియా గాంధీ గారు భారత దేశ ప్రధానికి వ్రాసిన ఉత్తరం.

(సభలో తీవ్ర అంతరాయం)

దళితులకు, గిరిజనులకు అనేక దశాబ్దాలుగా అన్యాయం జరుగుతుంది కాబట్టి, ఈ దేశంలో ఉన్నటువంటి దళితుల, గిరిజనుల అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులను పూర్తి స్థాయిలో ఖర్చు చేయడానికి ప్రయత్నం చేయమని యుపిఏ ఛైర్‌పర్సన్‌గా శ్రీమతి సోనియా గాంధీ గారు ప్రధాన మంత్రికి ఉత్తరం వ్రాయడం జరిగింది. ప్రధాన మంత్రి గారు ఆ ఉత్తరం గురించి ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రుల దృష్టికి కూడా తీసుకురావడం జరిగింది. ఎస్సీ, ఎస్టీ సబ్-ప్లాన్‌కు సంబంధించి బిల్లును తీసుకురావడానికి ఆంధ్రప్రదేశ్ ఈరోజు అగ్రస్థానంలో నిలబడి, ముందుకువచ్చి ఒక రోల్ మోడల్‌గా భారతదేశంలో నిలబడింది.

(సభలో తీవ్ర అంతరాయం)

MR. CHAIRMAN: Now, the House is adjourned for half an hour.

(Then the House adjourned at 11.28 a.m., for half an hour)

11.10am

(THE HOUSE REASSEMBLED AT 11:15 A.M.)
(HON'BLE CHAIRMAN IN THE CHAIR)

MR. CHAIRMAN: All the Papers are deemed to have been laid on the table of the House.

3. సభాసమక్షంలో ఉంచిన పత్రాలు.

**PAPERS LAID**

1. A copy of the Andhra Pradesh Value Added Tax (Second Amendment) Ordinance, 2012 (A.P. Ordinance No.9 of 2012), as required under Clause 2(a) of Article 213 of the Constitution of India.

2. A copy of the Jawaharlal Nehru Technological Universities (Second Amendment) Ordinance, 2012 (A.P. Ordinance No.7 of 2012), as required under clause 2(a) of Article 213 of the Constitution of India.

3. A copy of the Andhra Pradesh Education (Second Amendment) Ordinance, 2012 (A.P. Ordinance No.8 of 2012), as required under clause 2 (a) of Article 213 of the Constitution of India.

4. A copy of the Andhra Pradesh Co-operative Societies (Second Amendment) Ordinance, 2012 (A.P. Ordinance No.6 of 2012), as required under clause 2(a) of Article 213 of the Constitution of India.

## PAPER PLACED

A copy of the report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 29th November, 2012.

Now, we will take up short discussion on Relief and Rehabilitation measures taken on account of recent Neelam Cyclone.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డిః అధ్యక్షా, ఇంతకుముందు సభ వాయిదా పడకముందు నేను మాట్లాడుతున్నాను. మధ్యలో ఆపవలసి వచ్చింది. తమరు అనుమతిస్తే ఆ విషయం పూర్తి చేశాక మిగతా ఎజెండా ప్రకారం సభను కొనసాగించవలసిందిగా కోరుతున్నాను.

(సభ్యులు శ్రీ దాడివీరభద్రరావు, శ్రీ చేరుపల్లి సీతారాములు, శ్రీ జల్లి విల్సన్ లనుండి అంతరాయం)

అధ్యక్షా, ఇంతకుముందు నేను * అనే పదం వాడాను. అది సరైనది కాదు అని కొంతమంది సభ్యులు సూచించారు. నేను ఆ పదాన్ని విత్‌డ్రా చేసుకుంటున్నాను. దయచేసి ఆ పదాన్ని రికార్డునుండి తొలగించవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ః అప్పుడే అనుసూచిత అని అన్నారు.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డిః వాదోపవాదాల్లో సరిగ్గా అర్థం కాలేదని మరల చెబుతున్నాను సార్. అనుసూచిత అనేది సరైన పదజాలం అని నేను భావిస్తున్నాను. అధ్యక్షా, మన దేశంలో అత్యున్నతమైన నేషనల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్‌కు అధ్యక్షులుగా ఉన్న సోనియా గాంధీ గారికి , దేశ ప్రధాని శ్రీ మన్‌మోహన్ సింగ్ గారికి లేఖ వ్రాయడం జరిగింది. రాబోయే పంచవర్ష ప్రణాళిక మొదలుకొని ఈ సబ్‌ప్లాన్ యొక్క నిధుల వినియోగం పూర్తి స్థాయిలో ఆయా వర్గాలకు అందే విధంగా భారత ప్రభుత్వానికి తెలియచేయడం జరిగింది. నేషనల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ సమావేశం జరిగినప్పుడు మన రాష్ట్ర ముఖ్యమంత్రిగారు కూడా పాల్గొనడం జరిగింది. అంతేకాకుండా.....

( ఈ దశలో గౌరవ ప్రతిపక్ష సభ్యులు సర్వశ్రీ దాడి వీరభద్రరావు, బి. వెంకటేశ్వర్లు, బాలసాని లక్ష్మీనారాయణ, పోట్ల నాగేశ్వర రావు, ఎమ్.వి.ఎస్. శర్మ, సయ్యద్ అల్తాఫ్ హైదర్ రజ్వీ, చేరుపల్లి సీతారాములు, జల్లి విల్సన్ తదితరులు వెల్ వద్దకు వచ్చి సభకు అంతరాయం కలిగించసాగారు.)

శ్రీ ఎమ్.వి.ఎస్.శర్మః సార్, దయచేసి వాయిదా తీర్మానాన్ని అనుమతించండి.

శ్రీ దాడి వీరభద్రరావుః అసలు విషయాన్ని వదిలేసి మంత్రిగారు ఇంకేదో చెబుతున్నారు.

శ్రీ సి. రామచంద్రయ్య (అసెంబ్లీ) ః చెప్పవలసిన అవసరం ఉన్నది. ఏదైనా విషయంపై పూర్వాపరాలు ఏవిధంగా ఉన్నాయనే వివరాలు ఆర్థిక మంత్రిగారు చెబుతున్నారు. భారత దేశంలో ఎక్కడా లేని విధంగా మనరాష్ట్రంలో జరిగింది. అందుకు సంబంధించిన వివరాలను సభ దృష్టికి తీసుకురావలసిన అవసరమున్నది.

(అంతరాయం)

శ్రీ బాలసాని లక్ష్మీనారాయణ (అసెంబ్లీ) ః సార్, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ గురించి చర్చించడానికి మేము సిద్ధంగా ఉన్నాము. అది కాకుండా ఇంకేదో చెబుతున్నారు. నిన్న బిఏసిలో తీసుకున్న నిర్ణయానికి మేము కట్టుబడి ఉన్నాము.

మిస్టర్ ఛైర్మన్ః చెప్పేది వినండి. ప్రభుత్వం ఏమి చేస్తుందనే వివరాలు ప్రజలకు తెలియాలి కదా! తరువాత డిబేట్‌లో వివరంగా చర్చించుకునే సమయం ఉంటుంది.

Sri Syed Altaf Hyder Razvi : Sir, table the report.

(సభలో తీవ్ర అంతరాయం)

11-20 a.m,

(Interruptions)

CHAIRMAN: Now, the House is adjourned to meet again at 10-00 a.m. on Monday, the 10th December, 2012.

(The House then adjourned at 11-21 a.m.)

* * *